Regd No. H. 40 / M. 3813

మాగ్రంథాలు

గోల్కొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

హిందువుల పండుగలు — గోల్కొండపత్రికాలయం

సంపుటము ౧౮ ● హైద్రాబాదు దక్కను ● స్వభాను ఆషాఢ శు ౧౩ (౧౫-౭-౧౯౪౩) గురువారము ● సంచిక ౫౦

యూరపుఖండ యుద్ధప్రారంభము

సిసిలీలో బ్రిటిషు, అమెరికను సేనలు దిగి, ముందుకుసాగుచున్నవి

మధ్యధరాసముద్రములో జులై ౯ తేదిరాత్రిం బగళ్లు సిసిలీపై తీవ్రమువైన విమానాలదాడులు జరిగినవి. ౧౦ తేదిన ఉదయం సిసిలీలో బ్రిటిషు మిత్రమండలివారి సేనలు దిగుటకు ఆరంభించినవి. బ్రిటిషువారు తూర్పు మధ్యధరా సముద్రముపైన న్యూ, అమెరికనులు పడమటి మధ్యధరాసముద్రము పైనను దక్షిణ యూరపు కై దండయాత్రను ప్రారంభించుటకు ఏర్పాటు చేసికొనినట్లు జర్మనులు నుడుచున్నారు.

బ్రిటిషుమిత్రమండలివారి సేనలు సిసిలీ ఆగ్నేయభాగములో సైరాకుస్సును కాటేనియాను మధ్యన [illegible] దిగినవి. దిగినప్పుడు వాటికి రక్షణగా బ్రిటిషుయుద్ధనౌకలనుండి శత్రువుపైకి తుపాకుల దెబ్బలు ప్రయోగింపబడుచుండెను. ఈ సేనలు ఉదయము [illegible] గంటలవేళ దిగెను, [illegible] గంటలవేళ బ్రిటిషు సేనలు ముందుకుసాగిపోవుచుండెను. జర్మనుపక్షపు సేనలు చాలతీవ్రముగా ప్రతి[illegible] పోరాటములు చాలతీక్ష్ణములుగా [illegible] చెప్పబడుచున్నది. సిసిలీపై విమానాల యుద్ధములుకూడ చాలతీక్షణములుగా జరుగుచున్నవి. బ్రిటిషు వారిపక్షమున భారతీయసేనలు కనడావారిసేనలు, [illegible] బ్రిటిష్వారి సేనలు [illegible] చున్నవి. [illegible]

ఉంచుదని అమెరికను యుద్ధశాఖాధికారులన్నుచున్నారు.

జులై ౧౧ తేదినాటివార్తలవల్ల ఇప్పుడు సిసిలీలోని యుద్ధములో రంగవ మెట్టు ఏర్పడినట్లు తెలియుచున్నది. బ్రిటిషుమిత్రమండలివారి సేనల అగ్రభాగములు మహావేగముగా ముందుకుపోవుచున్నవి. అవి సైరాక్యూసును దక్షిణమున సముద్రతీరపు రేవుపట్టణము ఆక్రమముగా నున్నవి. అక్కడినుండి ఆ [illegible] లో జర్మను సేనల [illegible] స్థానముల వైపు పోవుచున్నవి. ఇప్పుడీసేనలవల్ల సిసిలీ ఆగ్నేయమూలన సముద్రతీరములోనుండు ముఖ్యమైనరోడ్డు శత్రువుయొక్క చేయిజారిపోవునట్లున్నది. సిసిలీదక్షిణభాగమందలి సముద్రతీరము బ్రిటిషుమిత్రమండలి వారివశములో నున్నది. [illegible] నుండు [illegible] విమానాశ్రయము బ్రిటిషు [illegible] వశమైనది. మరికొన్ని విమానాశ్రయములు కూడ వారివశమైనవి. వీటిని పట్టుకొనియున్న బ్రిటిషు సేనలు [illegible] కలిసినవి. [illegible] సిసిలీలో [illegible] బ్రిటిషు మిత్రమండలివారు [illegible]

గాంధిగారు ఉల్లాసంగా ఉన్నారు

నాగపూరు, జులై ౧౦

శ్రీమతి కస్తూరిభాయి గాంధిగారినుండి ఒక సేవాగ్రామం ఆశ్రమమునకు వచ్చిన లేఖవల్ల గాంధిగారిఆరోగ్యము చక్కగానున్నట్లును, వారు ఉల్లాసముగ నున్నట్లును తెలియుచున్నది. శ్రీమతి కస్తూరిభాయిగారి ఆరోగ్యముకూడ బాగైనదట.

(యు-ప్రె)

అయితే యింతవరకు సముద్రతీరమున రక్షణ చేయుచున్న శత్రుసేనలను బ్రిటిషువారి సేనలుతాకినవేగాని శత్రువుయొక్క ప్రధానములైన సేనలు ఇంకను తగులలేదు అని చెప్పుచున్నారు.

ఇంతవరకు జర్మనుపక్షసేనల ఎదురుదాడులు చాలతీవ్రముగానుండినవి. [illegible] ఎదురుదాడులను అమెరికనులు తిరుగుకొట్టిరి. ఇంతవరకు జరిగిన యుద్ధములో జర్మనులును, ఇటాలియనులను అనుసైనికులను అనేకులు ఖైదుచేయబడినారట. దక్షిణఆఫ్రికావారి విమానాలును, అమెరికనుల విమానాలును సిసిలీపై తీవ్రమునైన దెబ్బలను వేయుచున్నవి. మిత్రమండలివారు ఇంకను క్రొత్తసేనలను నౌకలలోతెచ్చి సిసిలీలో దింపుచున్నారు.

సిసిలీలో యుద్ధమునుగురించి అక్కడ పోరాటము చేయుచున్న బ్రిటిషుపక్షసేనలకన్నిటికిని ప్రధాననాయకుడైన అమెరికను [illegible] [illegible]

పూర్వసమాచారములు

[illegible]

[ఇంక పేజీ చూడుడు]

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర ఆషాఢ శు॥ ౧౩ గురువారము

హైద్రాబాదులో ప్రాచీనవస్తువులు

మన ప్రభుత్వమువారు ప్రాచీన వస్తువులను భద్రపరుచుట, సేకరించుట, త్రవ్వి బయలు పరచుట, మున్నగు పనులను చాలా ప్రశంసనీయముగా చేయుచున్నారు. ఈమాస హైద్రాబాదు సమాచారములో "ప్రాచీన సంస్కృతి చిహ్నములు" అను శీర్షికతో నాకచక్యపు వ్యాసము ప్రకటించినారు. అందు ముఖ్యాంశములను ఇంతతో ప్రకటింతుము. ఆవ్యాసమును చదివినట్లయిన మన ప్రభుత్వమువారి చర్యలను ప్రశంసింపక తప్పదు. జగత్ప్రసిద్ధమగు ఎల్లోరా అజంటా శిల్పాలను చిత్రాలను బహు సంవత్సరాలనుండి కాపాడుచు వచ్చినారు. అవిగాక బహు పురాతన దేవాలయములను బహమనీ గోలకొండ రాజ్యాల కాలమునాటి మసీదులను దర్గాలను కోటలను కాపాడుచు నాశనము చేయబడకుండా నిలబెట్టి కాపాడినారు.

అవిగాక హైద్రాబాదునగరములో ప్రాచీనవస్తువులను సేకరించి ఒకచిత్ర ప్రదర్శనశాలలో రక్షించుచున్నారు.

ఈమధ్య ౫౦ సంవత్సరాలనుండి వారు చేసినసేవ యింకను మెచ్చుకొనదగినది. అశోకుని కాలమునాటి వస్తువులను ఆనాటిలిపిగల గ్రంథాలను సేకరించినారు. బహు పురాతన తాటాకు గ్రంథాలను కొనినారు. అన్నింటికన్న విశేషమేమన కొండాపురమువద్ద క్రీస్తుశక ద్వితీయ తృతీయ శతాబ్దములనాటి ఆంధ్రనగరాన్ని కనుగొన్నారు. అందు అరుదైన నాణెములు లభించినవి. వాటిలో కొన్ని యింతవరకు కనుగొనబడనట్టి వున్నవని తెలిపినారు. అందు కొన్ని గౌతమీపుత్ర శాతకర్ణి నూతనవిధమగు నాణెములు కలవట. వరంగలు హనుమకొండలలో ప్రాచీన కాకతీయులకాలమునాటి శిల్పాలు దిబ్బలై మూతబడిపోయినవనియు ఆదిబ్బలను త్రవ్వి యుద్ధరించవలెననియు అనేక సంవత్సరాలనుండి మేమభిప్రాయపడియుంటిమి. సర్. టాస్కరు దొరవారి పున్యామా అన్నట్లు వారు కొన్నియేండ్ల క్రిందట ఓరుగల్లుకోటను శిథిలాలను పరీక్షించి అందలి దిబ్బలను త్రవ్వుటకై ఆజ్ఞాపించిరి. దానివలన అనేక క్రొత్తవిషయాలను చారిత్రికులు తెలుసుకొనగలిగిరి. మధ్యకాలములో పని ఆగిపోయియుండెను. ఇప్పుడుమరల ప్రారంభించినట్లు అర్థమగుచున్నది. హనుమకొండలో ఓరుగల్లులోను క్రొత్తగా ప్రాచీన దేవాలయములు త్రవ్వడమువల్ల బయటపడినవని తెలిపినారు. రెండు ఏండ్ల క్రిందట తెనుగు శాసనాలకొన్ని తీర్చి ముద్రించినారట. అదిచాలా ప్రశంసనీయమగు విషయము. రాష్ట్రములో చారిత్రికపువిలువగలిగి ప్రచురింపదగిన శాసనములు నూర్లకొలది యున్నవి. అవన్నియు తొందరగా ముద్రించి చరిత్రకు సహాయపడుదురుగాక.

ఈసందర్భములో రెండు సూచనలను చేయుచున్నాము. ఓరుగల్లులోను ఔరంగాబాదులోను ప్రాచీనవస్తు ప్రదర్శనశాలలను స్థాపించవలెను. రెండవది రాష్ట్రములో శాసనములందును ప్రాచీనచరిత్రయందును, నాణెములందును, శిల్పములందును నిపుణులైనవారు కనబడుచున్నారు. లక్ష్మణరాయ పరిశోధకమండలివంటివి కానవచ్చుచున్నవి. కృష్ణరాయ గ్రంథాలయములవంటివి శ్రద్ధతీసుకొనుచున్నవి. ఇట్టివాని సహకారమును ప్రభుత్వమువారు పొందుచు వానికి విరివిగా సహాయముచేయవలెను. బయటివారెందరో వేషాలు వేసుకొని ముద్దయినపేర్లు పెట్టుకొని మన ప్రభుత్వమునుండి గొప్పగొప్ప మొత్తములను పొందుచున్నారు. నిజమైనముల్కీలకే నిజమైనముల్కీ-సంస్థలకే ముల్కీల ద్రవ్యమును వినియోగించుట ప్రభుత్వ ధర్మము న్యాయపద్ధతియునై యుండునని మరొకమారు తెలుపుకొనుచున్నాము.

ఇందూరు మహారాజుగారికి మళ్ళీవివాహము

ఇందూరు మహారాజుగారు ఇదివరలో వివాహమాడిన అమెరికనుస్త్రీని వదలిపెట్టుటకై న్యాయస్థానములో చర్య అమెరికాలో జరుగుచున్నట్లు ఇంతకుపూర్వము వినియుంటిమి. ఇప్పుడు అమెరికానుండి మహారాజాగారికి యూఫెమియా క్రేగ్ అను ఆమె తను విడాకులిచ్చియుండినభార్యతో జులై ౬వ తేది మంగళవారమునాడు రెన్యుగరంలో వివాహమైనట్లు వార్తవచ్చినది. ఈక్రొత్తభార్య వయసు ౩౬ సంవత్సరాలు. ఆమె అదే మంగళవారము మధ్యాహ్నానికి కొంచెమునుందు భర్తయగు ఫ్రాంక్లిన్ క్రేగ్ గారిని వదలిపెట్టెనట. ఇతడుఇండియాలోనే ఒక అమెరికను విమానాలకంపెనీలో ఉద్యోగి ఆమె మహారాజుగారు అమెరికాకుపోయినపుడే తానును ఇండియానుండి అమెరికాకుపోయియుండెను. వారిరువురును ఒక వేరొకచోటి నివాసములో రెనో (నెవాడా)లో బసచేసిరి. క్రేగ్ గారిసతి తనభర్త క్రూరుడనుసాకుతో ఆయనకు విడాకులిచ్చెనట.

భారతదేశంలో కఠిన చర్యలు

(అ.ప్రె-సూ.ప్రె)

శ్రీమతి ఉమ్మాళా మేశ్వరి నెహ్రూగారు బహిరంగ సభలలో పాల్గొనరాదని గావించినఆజ్ఞను ఉల్లంఘించినందుకు భారతదేశరక్షణ నియమాలలలో ఒక నియమమునుసరించి అరెస్టుచేసియుండిరిగదా! ఆమెవిచారణ మొదటితరగతి మేజిస్ట్రేటుగారి సముఖములో స్త్రీలజేయిలులో జూలై ౪ వ తేదీన ప్రారంభమయ్యెను. సుమారు ౬మంది సాక్ష్యమును గైకొనినతర్వాత మేజిస్ట్రేటుగారు ఆమె పై భారతదేశరక్షణనియమాలలో ఒక నియమము ననుసరించి నేరమునారోపించెను. రామేశ్వరి నెహ్రూగారు తాను నిర్దోషినని వాదించెను.

అహమ్మదాబాదు, జులై —

గాంధీరోడ్డులో జరిగిన ఒకపోలీసుపైపై పోలీసుల తుపాకులను వేయగా ఒకడు గాయపడెను. ఊరేగింపులోనివారలు రాళ్ళురువ్వగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించిరి, కాని ఎవరికిని గాయములు తగలలేదు. సుమారు ౧౨ మంది అరెస్టుచేయబడిరి. నగరమందంతటను అనేకస్థలములలో పోలీసులపై రాళ్లురువ్వబడెను. మిల్లులు మార్కెట్లు, చాలాదుకాణములు నేడు మూయబడియుండెను.

బెల్గాం, జులై —

హిండల్గా జైలులో డాక్టర్ శ్రీరామమూర్తి గారును, వారికాంపౌండరును వారియింటిమొక్కయు, చికిత్సాలయమొక్కయు సోదాజరిగిన తర్వాత అరెస్టు చేయబడినారు.

పూనా, జులై —

లాహోరునుండివచ్చిన ఒకరు నగరములో ప్రాతే మార్కెటులో ఆక్షేపణీయములైన కేకలను వేయుటచే పోలీసులచే పట్టుకొని పోబడినారు.

సూరతు, జులై —

శుక్రవారము ఉదయము రాంపూరులో చేయబడిన ఒక ఊరేగింపును పోలీసులు చెదరగొట్టి భారతదేశరక్షణ నియమాలననుసరించి ముకుంద చంద్రదీపక్రాం అనువారిని అరెస్టుచేసినారు. బ్రాహ్మణకాలేజీలో భాండూప్ అను గ్రామములో ఇటీవల జరిగిన బందిపోటుకై పరదానివాసియగు జహాంగీర్ గారు పట్టుకొనిపోబడినారు.

కరాచి, జులై —

బ్రిటిషువారికి నాసన్నుపము అని గాంధిమహాత్మునిచే రచితమై, అలహాబాదు జర్నల్ ప్రెస్సులో ముద్రితమై, అనంత టెమోంగోరాని అనువారిచే ప్రకటితమైన ఇంగ్లీషు పుస్తకమును నిషేధించు ఆజ్ఞను సింధుప్రభుత్వమువారు జారీచేసినారు.

నాగపూరు, జులై —

మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారు భారతదేశరక్షణ నియమాలక్రింద నిర్బంధములోనుంచబడిన ౫౦ మంది ఖైదీలను ఇంతవరకు విడుదలచేయుటకు ఆజ్ఞ గావించినారు.

నాసిక్, జులై ౧౨

ఆక్షేపణీయమైన కరపత్రములను, ఒక సైక్లోస్టైలు యంత్రమును దగ్గరనుంచుకొనినదరు నేరమునకై డి. జి. పోఖార్కర్ అనువిద్యార్థికి ౬ నెలల కఠినకారాగారశిక్ష విధించబడినట్లు అహమ్మదు నగరమునుండి ఒకవార్త వచ్చినది.

సూరత్, జులై ౧౦

నిన్నరాత్రి అమ్మోటాకీసులో ఒకబాంబు ప్రేలగా కొన్ని బెంచీలు కొద్దిగా చెడిపోయినవి.

వసన్తటాకీసుయొక్క పాయిఖానాలో మరొక బాంబు ప్రేలి గోడలు కొద్దిగా చెడినవి.

క్రొత్తసూపర్ టాకీసులో ఒకబాంబు కనిపించినది. పోలీసులు దానిని తీసివేసిరి. పోలీసు విచారణ జరుగుచున్నది.

అమృతసర్, జులై ౧౧

నిన్నరాత్రి గుర్దాసపూర్ పోలీసులు పూర్వము మజ్లిస్ అహ్రార్ యొక్క అధ్యక్షుడగు మౌలానా అబ్దుల్ గఫ్ఫార్ గారిని గుజరాతువాలాలో ఆక్షేపణీయమైన ఉపన్యాసము నొసగెనను నేరమునకై భారతదేశరక్షణ నియమాలక్రింద అరెస్టుచేసి పట్టుకొనిపోయినారు.

మణిలాల్ గాంధిగారిపై మానసష్టపు దావా

దక్షిణాఫ్రికాలో "ఇండియన్ ఒపీనియన్" అనుపత్రికకు గాంధిమహాత్ముని కుమారుడగు మణిలాల్ మోహన్ దాసు గాంధిగారు అధిపతి. దానిలో ట్రాన్సువాల్ గండరగోళము' మరియు 'ట్రాన్సువాల్ ఇండియన్ కాంగ్రెసు ఎన్నికలు' అనురెండువ్యాసములు వరుసగా ఈసుదు జనవరి ౨౯, ౩౦ తేదుల సంచికలలో ప్రకటితములైయుండెను. ఆ టీకవలన పరువునకు మానష్టము కలిగించుచున్నవని ఆక్షేపించుచు ట్రాన్సువాలు ఇండియన్ కాంగ్రెసుయొక్క కార్యదర్శియగు సులేమాన్ మహమ్మదు నానాగారు దర్బాను లో సుప్రీం కోర్టులో దావా వేసి నష్టపరిహారముగా రెండువేలపౌనులుయివ్వవలెనని కోరినారు. ఆదావా విచారణ జులై ౪ తేదిన ప్రారంభమైనది.

పోలీసు వేషముతో బందిపోటు దొంగలు

సాంగ్లీ, జులై ౭

సుమారు ౫౦మంది పోలీసువేషములతో సాయుధులైనిన్నరాత్రి సాన్గుంపలను నగలవర్తకుని యింటిమీదపోయి ఆతనిని రూ. ౧౦౦౦౦లివ్వుమని అడిగినట్లును, అతడు జవాబిచ్చులోగానే వారలు పైపైబడి వాతలనుతీసి సొమ్ములు పాత్రలమున్నగు విలువగల వస్తువులను కొనిపోయినట్లును మిరాజనుండి ఒకసమాచారము తెలియవచ్చినది. దొంగిలించబడిన వస్తువుల విలువ ౫౦౦౦౦లకు పైబడి యుండవచ్చును.

భారతదేశపు సేనలో రాష్ట్రాల వంతులు

భారతదేశపు సేనలో ప్రతివంద పంజాబు రాష్ట్రమువారు ౫౦మంది, సంయుక్తరాష్ట్రమువారు ౧౦ మంది, బొంబాయిరాష్ట్రమువారు ౧౦ మంది వాయవ్యప్రసరిహద్దు రాష్ట్రమువారు ౫మంది, అజ్మీరు మరియు మర్వారా రాష్ట్రమువారు ౩మంది, బెంగాలు రాష్ట్రమువారు ౨ మంది, బరారుతో సహా మధ్యరాష్ట్రము, అస్సాము, బీహారు, ఒరిస్సా రాష్ట్రములన్నిటివారు కలిసి ౫ మంది సుమారు ౧౦మంది దేశీయరాజ్యముల వారు గలరని అమెరీగారు బ్రిటిషు పార్లమెంటు కామన్సు సభలో జులై ౯ తేదీన తెలిపినారు, ఇవిపూర్తిగా సరియైన లెక్కలను తెలుపజాలను, ఇంతవరకు తెలిసిన లెక్కలని.

మతభేదములవారీగా సేనలో ప్రతినూరింటికి ౩౫మంది మహమ్మదీయులు, ౫౦మంది హిందువులు, (గూర్ఖాలతోసహా) ౧౦మంది, సిక్కులు, క్రైస్తవులతోసహా తక్కినవారలందరును కలిసి ౭గురును ఉన్నట్లు అమెరీగారు చెప్పిరి.

ఆహారపదార్థాల కాన్ఫరెన్సు

ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములయొక్కయు, సంస్థానాల ప్రభుత్వములయొక్కయు ప్రతినిధులను పిలిపించి ఢిల్లీలో జరిపిన ఆహారపదార్థాలను గురించిన మహాసభలో జులై ౬వ తేదీన సర్ అజీజుల్ హక్కుగారు ఇండియా ప్రభుత్వము వారి నిర్ణయములను తెలియజేసినారు. అవి ఏమనగా పట్టణాలలో క్రమక్రమముగా ఆహారపదార్థాల రేషనింగును పెట్టవలెను. ఇప్పుడు ఇండియా ప్రభుత్వమువారు ధరలింతకంటె ఎక్కువకారాదని శాసించరు కాని, మొత్తముమీద అన్ని పదార్థముల ధరలను హద్దులోనుంచుటకు సాధ్యమైన ప్రతిచర్యను గైకొందురు. రాష్ట్రములలోను సంస్థానములలోను ప్రభుత్వములు ధరలను హద్దులోనుంచుకొనుటకు చర్యలను గైకొనవచ్చును. పదార్థములను దాచుకొనువారలపైనను, మితిలేని లాభములు గుంజుచువారలపైనను రాష్ట్రాలయొక్కయు, సంస్థానాలయొక్కయు ప్రభుత్వములు అన్నియు కఠినచర్యలను గైకొనవలెను. నిరాటంకముగా వ్యాపారమును సాగించుపద్ధతిని గురించి ఆలోచించునదికేమి, ఏపదార్థములుగాని తక్కువగా ఉంటే రాష్ట్రాలుగాని, సంస్థానాలుగాని అవి ఎక్కువగానుండు రాష్ట్రాలతో మాట్లాడి సౌకర్యమైనపుడెల్ల రైల్వేవారలతోగాని, నౌకలవారలతోను తెప్పించుకొనవచ్చును. ముందుకాలానికి ప్లానులు వేయుటకు సంబంధించిన సమస్యలను గురించి ఆలోచించుటకు సెప్టెంబరునెలలో ఒక సభ జరుగగలదు. ఇవి ఇండియా ప్రభుత్వమువారి నిర్ణయములు.

బ్రిటీషువారికి ఇండియా చెల్లించిన పెన్షనులు.

౧౯౪౧, ౧౯౪౨ సంవత్సరముల మధ్య ఇండియావారు తమదేశములో పనిచేసిన బ్రిటిషువారిలోని మిలిటరీ సివిలు అధికారులకు రెండుకోట్ల ౧౦లక్షల పౌనులను చెల్లించినట్లు ఆమెరీగారు జులై ౯ తేదీనాడు బ్రిటిషుపార్లమెంటు కామన్సు సభలో తెలిపిరి. ఇంతేకాకుండా బ్రిటిషు సేవకు చెందిన అధికారులును సైనికులును ఇండియాలో చేసిన ఉద్యోగాలకై ౧౧లక్షల పౌనులు చెల్లించినారని.

బ్రిటిషువారి యుద్ధసామగ్రుల ఉత్పత్తి

బ్రిటిషుప్రభుత్వమందు ఉత్పత్తిశాఖ మంత్రియగు ఆలివర్ లిటిల్ టన్ గారు జులై ౮వ తేదీన చేసిన బ్రాడుకాస్టుఉపన్యాసములో బ్రిటిషువారికియుద్ధసామగ్రిసమృద్ధిగా ఉండుటవల్ల దానిఉత్పత్తి కార్యములను ఇప్పుడుతగ్గించి విమానాలఉత్పత్తినిప్పుడు ఎక్కువచేసినట్లు చెప్పిరి. బ్రిటిషు సామ్రాజ్యములో మొత్తము యుద్ధసామగ్రులఉత్పత్తి ఇప్పుడు జర్మనీ, ఆక్రమితయూరోపుదేశాలన్నిటిలోను కలిసి ఉత్పత్తియగుచున్నంత దానికంటె ఎక్కువగానున్నదని.

నిజాం రాష్ట్రాంధ్రమహాసభ

అత్రాఫుబల్దాజిల్లా కార్యకారిణీ సభ సమావేశము

అత్రాఫుబల్దాజిల్లా కార్యకారిణీ సభాసమావేశము ౨వ మహారేవరు ౧౩౫౨ ఫ. నాడు సాయంత్రము ౭గంటలకు జరిగెను. ఇతరము లైనతీర్మానములతోపాటు దిగువతీర్మానములు అంగీకరింపబడెను.

౨౭—౭—౫౨ తేదినాటి స్థాయిసంఘ తీర్మానము ప్రకారము కార్యక్రమమును అమలుపెట్టు సందర్భములో కనీసప్రయాణవ్యయములు, సభ్యుడు కోరినపుడు ఇవ్వబడును. సభలకు వచ్చుసభ్యులకు ప్రయాణఖర్చులనిచ్చు ఉద్దేశ్యము లేదు. కావున మందు జిల్లా కమిటీసభలకుగాని స్థానిక కమిటీల సభలకుగానివచ్చుసభ్యుల ప్రయాణఖర్చులు ఇవ్వబడజాలవని ఈసభవారు తీర్మానించుచున్నారు.

శ్రీయుత డి. రామారెడ్డిగారు కార్యదర్శిపదవినుండి విరమించుకొని పంపుకొనిన రాజీనామా చదువబడి, అంగీకరింపబడెను. వారిస్థానమున కార్యకారిణీసభ్యుడగు శ్రీయుత డి. రామారెడ్డిగారు యథావిధిగా కార్యకారిణీసభ్యులుగానుందురని తీర్మానించనైనది.

స్థాయిసంఘమువారి సర్క్యులరు ప్రకారము స్థానిక కమిటీలు ఇన్స్పెక్షనుకొరకు ఈదిగువవారిని నియమించి తొందరగా తమనివేదికలను పంపకోరుటకు తీర్మానించనైనది.

మర్కిటాలూకాసంఘము-శ్రీయుత డాక్టరు చెన్నారెడ్డిగారు, ప్రొద్దుటూరు పట్టీసంఘము కొండాసత్యనారాయణ రెడ్డిగారు, చాగాయతు తాలూకాసంఘము డి. రామారెడ్డిగారు, తూప్రాను పట్టీసంఘము ఏదుగని నారాయణగారు, జనగామ తాలూకాసంఘము బి. రామారెడ్డిగారు, మునగాల పట్టీసంఘము వరకాంతము గోపాలురెడ్డిగారు,

స్థాయిసంఘకార్యకారిణీసభవారిచే తయారు చేయబడిన ఉపనిబంధనలను అమలులో పెట్టుటకు కార్యదర్శిగారిచే తయారుచేయబడిన సర్క్యులరునుఅంగీకరించుచు స్థానిక కమిటీలవారలను ఈ విధానమును అమలులో పెట్టుటకు ఈసభవారు ప్రోత్సహించుచున్నారు.

ఆంధ్రప్రాంతీయ హిందూమహాసభలో మన కార్యకర్తలు చేరినసందర్భములో స్థాయిసంఘకార్యకారిణీసభ తీర్మానముననుసరించి, చర్యతీసుకొనవలెను. ప్రస్తుతమువాయిదావేయబడినది

కార్యకారిణీసభలకు వరుసగా (సరియైన) కారణములు లేకుండా మూడుసారులు రానిసభ్యులను కార్యకారిణీసభయొక్క సభ్యత్వమునుండి తొలగించుటకు ఈసభవారికి అధికారముండునని తీర్మానించనైనది.

ఆహారసమస్యనుగూర్చి స్థాయిసంఘకార్యకారిణీసభవారిచే తయారుచేయబడిన స్థానికకమిటీలకార్యప్రణాళికను చదువబడి వివరములు చర్చింపబడెను. ఈప్రణాళికను అమలులోపెట్టుటకు స్థానికకమిటీలను కోరవలెనని తీర్మానించనైనది.

ఆంధ్రవాఙ్మయ సేవాసమితి
(పాల్వంచసంస్థానము)
కవితాగోష్ఠి

(ఒ—వి)

ఇచ్చటనివసించు వాస్తవ్యులును, ప్రాథకవులునగు శ్రీ మకఫరీదుశాస్త్రిగారు ౧—౭—౫౩ తారీఖున విచ్చేసి కిన్నెరసాహిత్యకటీరమున గ్రామ్యకంఠముతో కమకవితాగోష్ఠిని జరిపించి సమితిసభ్యుల సన్మానమునకు పాత్రులైరి. నీటిలీనల వేమనకావ్యమును రచించి, హేమచంద్రాభ్యుర వాస్తవ్యులును, కవితాప్రియులకు, జమీందారులునగు శ్రీయుత కొండపల్లిగోపాలరావు దేశముఖు దేశపాండ్యా గారికి కృతినొసంగి పురస్కరించిరి. శ్రీకైశ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు, మహాకవి విశ్వనాథ సత్యనారాయణ ఏ.—ఏగారు ప్రశంసాభిప్రాయముల నిచ్చిరి

జ్ఞానవర్ధిని ప్రాథమిక పాఠశాల
(గద్వాల సంస్థానము)

ఈపాఠశాల (గద్వాలసంస్థ) సమీపములో ౧౫జూలై ౧౯౪౩ నాడు స్థాపించబడినది. దాని నవీన పద్ధతిప్రకారము ఇంగ్లీషు, ఉర్దు, తెలుగు, హిందీ బోధింపబడుచున్నది. సంస్థానపుండల ప్రజలు తమ తమ బాలుర పంపగలరు.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కరీంనగరం జిల్లాసంఘ సమావేశము.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కరీంనగరం జిల్లాసంఘము కరీంనగరంలో ౨౫, ౨౬ అమర్దాదు ఫ. తేదులలో సమావేశమై ఇతరములైన అనేక తీర్మానములతోపాటు ఈ క్రింది తీర్మానములను ఆమోదించినది.

కరీంనగరం జిల్లా ముఖ్యకార్యకర్తలును ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభ్యులునగు శ్రీ యమ్. భూపతిరెడ్డిగారిని యుద్ధప్రయత్నములకు వ్యతిరేక ప్రచారము చేయుచున్నారను నెపముపైన ప్రభుత్వమువారు వారి స్వగ్రామములో దిగ్బంధన గావించినందుకు ఈ సభవారు మిగుల విచారమును పడుచున్నారు. శ్రీభూపతిరెడ్డిగారి యుద్ధప్రయత్నమునకు మిగుల కుతూహలముగానుండి రాత్రింబగలు బీదప్రజల సహాయముచేయు వారుగాన ప్రభుత్వమువారు యిప్పుడైనను నిజమెరిగి వారిపైనున్న దిగ్బంధన ఆజ్ఞను లగించివేవలెనని ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

అధిక ఆహారపదార్థోత్పత్తి

౧ఆహారసమస్యనుపరిష్కరించుటకుగాను తిండిధాన్యముల నధికముగా నుత్పత్తిచేయుటకు రైతులను ప్రోత్సహించుటకై ప్రభుత్వమువారు గస్తినిషాన్ ౧౯ (౧౫ తీరు ౧౩౫౧) ద్వారా ప్రత్తి, ఆముదము మొదలగు వ్యాపారపదార్థములకు బదులు సజ్జ, జొన్న, గోధుమ వరిమొదలగు తిండిధాన్యములను గడ్డిమేత పైరులను సేద్యముచేసినచో సగము సిస్తును మాఫిచేయబడుననియు, మరియు సేద్యయోగ్యమై గైరాబాదు, ఖారిజఖాత పోరంబోగు మొదలగుభూములను అనుమతిపొంది సేద్యముచేసినను లేక అనుమతి పొందకనే పైసూచనప్రకారం సేద్యముచేసినను తావాన్ విధించకుండుటయేకాక అసలు సిస్తులోగూడ సగము మాఫిచేయబడుననియు ప్రకటించియుండిరి. కాని వరంగల్ సుబేదారుగారు మురాసిలా నిషాన్ ౧౧౧౫ [౫ అమర్దాదు ౧౩౫౧ ఫ] ద్వారా పైగస్తి ఆదిలాబాద్ ఔరంగాబాదు, బీడు, పర్భని జిల్లాల పతాభూములకుమాత్రమే వర్తించుననియు పోరంబోకు, ఖారిజఖాత మొదలగు పడావభూములవిషయము అన్నిజిల్లాలకు వర్తించుననియు నిర్దేశించిరి. కాని రైతులు చాలభాగము భూములు సేద్యముచేసుకొన్నపిదప సూబెదారుగారు మురాసిలా నిషాన్ ౫౧౭ (తేది ౪-౪-౫౨ఫ) జారీచేసిరి. అందు ఖారిజఖాత పోరంబోగు మొదలగు భూములలో నవీనముగా తిండిధాన్యములను సేద్యముచేయు రైతులకుమాత్రమే సగముధారాశిస్తు కొను సూత్రము అనుసరించవలెననియు, మొదటినుండి ఖారిజఖాత మొదలగు భూములను సేద్యముచేసినచో ఏపదార్థములను సేద్యముచేసినను రూ ౪ మాఫి వర్తించదనియును క్రొత్తగా పోరంబోగు ఖారిజఖాత భూములను అనుమతి పొంది లేక అనుమతిపొందక చేసినను తావాన్ విధించకుండుటయేకాక సగము మాఫియివ్వవచ్చుననియు ఆజ్ఞాపించిరి.

మరికొంతకాలమునకు సూబేదారుగారే మురాసిలా నిషాన్ ౧౧౫౭ (ఖుర్దాదు ౧౩౫౨ ఫ.) ద్వారా చెరువుమట్టిభూములకు తావాన్ తీసివేయుటకుగాని మాఫిచేయుటకుగాని వీలులేదనియు చెరువులలోని భూమి పంచిరకపు భూమికావున పూర్వమువలె తావాన్ విధించవలెకాకుండా భూమినుండి రైతులను తొలగించవలెయుననిగూడ సూచించిరి. అంతే కాకుండా పోరంబోగు భూములయందు చాలా కాలమునుండి ఆజ్ఞలేకుండనే సేద్యముచేయు రైతులపై తావాన్ మాఫిచేయుటకే కారణము లేదనియు, ధాన్యములధరలు హెచ్చినందున తావాన్ యిచ్చుకొనుట రైతులపై భారముకాదనియు ఆజ్ఞాపించిరి. ఆజ్ఞలు కరీంనగరం జిల్లాతోపాటు వరంగల్ సూబాకంతటికిని వర్తింపజేయబడినవి. ఈ ఆజ్ఞలను ప్రభుత్వమువారి స్థానిక క్రిందిఅధికారులు అవలంభించు విధానమును గురించి చెప్పనవసరము లేదు.

ఈసంవత్సరము పతిధాన్యము ధరభాగుగా యుండుటచే రైతులు తమసొంత ఆహారముకొరకే కాక లాభమార్జించుట దృష్టియగూడ అంగుళము భూమిలేకుండా తరిసేద్యముచేయుటకు విశ్వప్రయత్నము చేసినారు, తనవశంలోలేని కారణముల వలనతప్ప ఏరైతుకుకూడ తనభూమిని ఇష్టపూర్వకముగా పడావుంచలేను. అట్లైయున్నను వేల కొలది ఎకరములభూమిని జిల్లామొత్తములో కారణరహితంగానే పడావయుంచినారను నేరమును ఆరోపించుచు అక్రమరూపాయల పన్నును మాఫి చేయుటకు నిరాకరించియున్నారు. కావున ప్రభుత్వమువారు యుద్ధకారణమువలన ఏర్పడిన ఆహారలోపపు విషయసమస్యనెదుర్కొనుటకు ఈ క్రిందివిధానములను వెంటనే అవలంభించవలయును

౧. క్రిందిఅధికారులు ప్రభుత్వమువారి గస్తీనిషాన్ ౧౯కి విరుద్ధముగా వేసిన పన్నుల సన్నిటిని యావత్తుభూములకూడ అక్రమమునినిర్ణయించి ఇదివరకే వసూలైనచో రైతులకు తిరుగ యిచ్చునట్లు ఆజ్ఞాపించవలయును.

౨. ఈసంవత్సరము ఇంతవరకుకూడ చెరువులలోకి నీరురాలేదు. ఇంకలో వచ్చుసూచనలుకూడ కనబడుటలేదు. ఖుష్కీసేద్యము చేసినచో ముందు ఏంతమాత్రము నీరువచ్చినను ఆకారణముగా ఖుష్కీచేసినారనునేరముపై తరిధారాలు విధించుచున్నభయముచేత తరి భూములను ఖుష్కీచేయుటకు జంకుచున్నారు అందుచే తరిభూములలో తిండిధాన్యపు పైరులను, మేత పైరులను సేద్యముచేసినచో ఖుష్కీధారాను మాత్రమే తీసుకొందుమని ప్రభుత్వమువారు వెంటనే ప్రకటించవలయును.

౩. ప్రస్తుతము రైతులు ఏలాటి కుంటలుగాని, తెగిపోయిన చెరువులను కాలువలనుగాని తీసుకొనుటకు వీలులేకుండా ఉన్నది. ప్రభుత్వమువారి వశమునుండికూడ అవసరమగుద్రవ్యము చెరువుకుంటలనిర్మాణమునకు వెచ్చింపబడుట లేదు స్వయముగా జలాశయములను నిర్మించుకొనదలచినను రైతులకు పగుళ్లు పొందుటకు సంవత్సరములకొలది కాలము కావలసియున్నది. అందుచే చిన్నచిన్నకుంటలను తెగిపోయినటువంటిచెరువులను క్రొత్త లేక పాతకాలువలను బాగుచేసికొనుటకుగాని నిర్మించుకొనుటకుగాని రైతులను ప్రోత్సహించుటకై ఇతర సర్కారి కార్యాలకు హాని కలుగకుండా చూచి పైవిధముగా జేయుటకు రైతులకు స్వేచ్ఛ నొసంగవలయును. అవసరమగుచో ఈవిషయములో యేవేనికలహములు జరుగునపుడు తీర్మానించు చేయు అధికారము కొలాక్దారకిచ్చివేయవలయును:

౪. షికంతాలాబులోని భూములను సేద్యముచేసుకొనుటకు బీదరైతులకు మాగినుం ఖుష్కీధారాపై నిచ్చివేయవలయును- ధనవంతులకు మాత్రము లాభము కలుగజేయు వేలముపద్ధతిని తీసివేయవలయును-

౫. జేరిబావులిభూములకు పారకంనీరు వాడినచో పారకంధారాను మాత్రమే తీసుకొనుటకాజ్ఞాపించవలయును-

౬. ప్రభుత్వమువారి యేభూమియైనను మహాసూరంచెరాయిలోతప్ప రైతులు ఆహారపదార్థములను సేద్యంజేసినచో ఏమీయుఁట హెచ్చింపు పన్ను తీసుకొనగూడదు-

౭. ఆహారపదార్థముల కష్టములు దేశములో చెందగుచున్న ప్రస్తుతఆందోళనను గమనించి భూమ్యాదాయమును హెచ్చింపుదృష్టి నుంచుకొనక కేవలం హెచ్చుభూభాగంలో తిండిధాన్యముల పైరులను నిండింపుటయే ముఖ్యలక్ష్యముగా నుంచుకొని అందుకు రైతులను సర్వవిధములుగా ప్రోత్సహించవలయును- అవసరమగుచో యిట్టి యవసరములన్నియు సూచించు తగువిధానిని నిర్ధారించి ప్రభుత్వమున కంద జేయుటకు ఒక్కోమున కమిటీనియమింపవలెను.

సారస్వత దిన చతుష్టయము

హైదరాబాదునగరము గతశుక్ర శనివారములలో శ్రీకృష్ణదేవరాయాంధ్ర నిలయములో సోమ మంగళవారములలో శ్రీ బాలసరస్వతీ నిలయములోను అతివైభవముగా జరిగెను. శ్రీకృష్ణరాయ నిలయములో ఆషాఢస్య ప్రథమదివసము జరిగెను. ద్వితీయదినమున కాళిదాసజయంతి జరిగెను. ప్రథమ దివసమున అయ్యగారి వేంకటాచలపతిగారు బహుశ్రావ్యముగ, వినోదకరముగ, పరిశోధనాయుక్తముగ మేఘసందేశమును గూర్చి చక్కని యుపన్యాసమిచ్చిరి. కాళిదాసు అనునది బిరుదమనియు ఆతని నిజమగు పేరు మాతృగుప్తుడనియు అతడు కాశ్మీరవాస్తవ్యుడనియు, అతడు విక్రమునకారంభమందే యుండెననియు తర్వాత మరికొందరు కాళిదాసబిరుదవాచ్యులు బయలుదేరిరనియు తెలిపిరి. ఆదినము శ్రీ పండిత ... వీరభద్రశర్మగారు ... చక్కని ... చేసిరి. రెండవదినము కాళిదాసును గూర్చి ఒక పండితుడు సంస్కృతములో నుపన్యసించిరి.

సోమవారమునాడు శ్రీ వి. రామానుజాచారి బి.ఏ.బి.ఎల్. గారి అధ్యక్షతలో బాల సరస్వతీ నిలయవార్షికోత్సవము జరిగెను. ఆ నిలయము వారి చేనడుపబడుచున్న పరోపకారిణీ బాలికాపాఠశాల విద్యార్థినులు ప్రార్థనసంగీతము పాడిరి. తర్వాత కార్యదర్శిగారగు శ్రీమతి కస్తూరి సీతారామరావుగారు నివేదికను చదివిరి. అందలి విశేషకాలమేమన నెలఆదాయము ... ఖర్చు ... అని తెలిపిరి. తర్వాత బి. విశ్వనాథ ఎం.ఏ.గారు తెనుగులో గానము అను విషయమును గూర్చి ... ఉపన్యసించిరి. భక్తి శృంగార గానములు, స్త్రీలపాటలు, ... ద్విపదలో ... ... గానములలో ... వ్రాసిన తెలిపిరి. తర్వాత విద్వాన్ కే. నరసింహాచారిగారు బాలసరస్వతియను పద వ్యాకరణములో చాలా అర్థములు ... ఆవన్ని నిరూపించుము వ్యాఖ్యానించిరి. తర్వాత ... వారి ... నిలయము ... సంవత్సరమునడచినను ... ... వచ్చుటను గురించి ... .

ఆంధ్రులు తమ గ్రంథాలయముల మంచి స్థితిలో నుంచుకొనవలెననియు, ఆంధ్ర భాషాభిమానము మానరాదనియు బోధించిరి.

మంగళవారమునాడు శ్రీ ... రామకృష్ణారావుగారి అధ్యక్షతలో సభ జరిగెను. శ్రీమతి ... సత్యవతీనాయుడుగారు గ్రంథాలయోద్యమమును గురించి విషయపూరితమైన చక్కని యుపన్యాసము నిచ్చిరి. తర్వాత శ్రీ బిదురు వెంకటశేషయ్యగారు తెనుగు వాఙ్మయములో హాస్యరసమును గూర్చి ఒక చిన్న ... లక్షణలక్ష్యయుక్తముగా నుపన్యసించిరి.

హైదరాబాదు రేడియో తెలుగు కార్యక్రమము

శనివారము ... నాడు ... సమయములోను ... గంటలనుంచి ... గంటలవరకు యుద్ధ వార్తలు, రికార్డుసంగీతం, "... ..." అను ప్రసంగము, రికార్డుసంగీతం, "నృత్యులు" (3వ ప్రసంగం) శ్రీ ... గారి ఉపన్యాసము జరిగెను.

నిజాంరాష్ట్రీ పద్మశాలీ నవయువక సంఘస్థాపిత ప్రయత్నములు.

కొన్ని దినములలో పద్మశాలి నవయువక సంఘము స్థాపింపబడును ... శ్రీమాన్ ... శ్రీమాన్ ... ప్రయత్నములు చేయుచున్నారు. ... ... మాకు పంపవలెను.

పద్మశాలి కార్యనిర్వాహక సంఘ సభ్యుడు
... ... ,
254, ..., హైదరాబాదు (దక్కన్)

చందా వివరాలు
సంవత్సరము చందా 6 ఈలి రూపాయలు
ఆరునెలలకు „ 3-౦-౦ „
విడి ప్రతికి ౦-౧-౦

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Volu 18 — No20] *Published on every Monday and Thursday Hyderabad Dn* 15-7-1943

యుద్ధ వార్తలు

[గత పేజీ తరువాయి)

రష్యా

రష్యాలో కుర్స్కునకు ఓరెల్ కును మధ్యన పోరాటము అంతకంతకు ఎక్కువ అగుచున్నట్లు జులై 10 తేదినాటి వార్తలవల్ల తెలిసినది. అందులో బెల్‌గొరాడు వైపున రష్యను విమానాలు బలవత్తరముగ నున్నట్లుగ లభ్యు. ఓరెల్-కుర్స్కు ప్రదేశము లో ఉభయపక్ష విమానదళములును ఆధిక్యత్తకై పెనగులాడుచున్నవి. బెల్‌గొరాడు రంగంలో జర్మనుల టాంకుదళములును, మోటారుదళములును జులై 7 తేదీ పూర్వాహ్ణకాలానికి రష్యాసేనల శ్రేణుల లోనికి చొచ్చుకొని పోయినవి. జర్మనులకు గొప్పనష్టములు కలిగించబడుచున్నవి. కాని జర్మనులు సహాయసేనలను తెప్పించి ఇంకనూ ఎక్కువ దాడి చేయుచున్నారు. అయితే వారు కుర్స్కు నుండి ఓరెల్ కుపోవు రైలుబాటనువారు స్వాధీనము చేసుకొనకుండ రష్యనులు నిరోధించినారు. కుర్స్కుకు దక్షిణములో జర్మనులు రష్యను సైనిక శ్రేణులలో చొచ్చుకొనిపోవ ప్రయత్నించుచున్న దళములను తీవ్రముగా ఎదుర్కొనుచున్నారు. కుర్స్కునకు బెల్‌గొరాడునకు మధ్యనున్న ప్రదేశములో జర్మనులు రష్యను సేనల రక్షణస్థానములలో జొచ్చినారు.

[illegible]

చైనా

[illegible]

రమును ఆక్రమించినది, ఈనగరము చైనాపరిపాలన నుండి గతశతాబ్దమున చైనాలోని పడమటి యూనాను రాష్ట్రములో కలిసినది.

చైనాలో జపాను దండయాత్ర ప్రారంభించి ఈజులై 7 తేదినాటికి ఆరు సంవత్సరములు నిండి ఏడవ సంవత్సరములో ప్రవేశించినది. ఈసందర్భమున చైనాలో పోరాటపువారి కోత్సవము జరుపబడినది. ఆసందర్భమున జనరల్ హోయింగ్ గారు చైనీయుద్ధ ప్రారంభమునుండి [illegible] మంది జపానీయ సైనికులు మరణించిరనియు, ఈ యుద్ధప్రారంభమునుండి జపానువారి నౌకాదళమునకు [illegible] యుద్ధనౌకలు నష్టమైనవియు, పడమటి యూనానులోను, బర్మా సరిహద్దునందును చైనీయుల రక్షణ ఏర్పాట్లు పూర్వముకంటె బలిష్ఠముగా నున్నవనియు చెప్పిరి.

చైనాయుద్ధపు ఆరవవార్షికోత్సవ సందర్భమున మిత్రదేశాలలోని ప్రముఖులు, [illegible] గారు, జెన్నా [illegible] మున్నగు అనేక ప్రసిద్ధవ్యక్తులును చైనావారి ధైర్యసాహసములను ప్రశంసించినారు. [illegible] "నేనుపుట్టినప్పుడు నాగరిక ప్రపంచమునకు [illegible] నాయిప్పటి వార్ధక్యములో చైనాయే నాగరిక ప్రపంచమునకు ఆశాజ్యోతిగానున్నది. [illegible]" అని సందేశమిచ్చినారు.

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

వైస్రాయిగారికి గాంధిగారి క్రొత్తలేఖ

క్రొత్తఢిల్లీలో ఒకక్రొత్తవదంతి అధికముగా వ్యాపించియున్నది గాంధిమహాత్ముడు వైస్రాయి గారికి ఏదియోముఖ్యమైనలేఖను వ్రాసి యున్నాడట. ఈలేఖవిషయమై వైస్రాయిగారు బ్రిటిషు ప్రభుత్వమునకువ్రాసి అభిప్రాయమును కనుగొని యుండవలెననుకొనుచున్నారు.

జులై 6 తేదినజరిగిన వైస్రాయికౌన్సిలు సమావేశమందు సర్ పురుషోత్తందాసు ఠాకూర్దాసు గారితీర్మానము దక్షిణఆఫ్రికాలో ఇండియాయొక్క హైకమిషనరుగానుండున్నవారిని రప్పించివేసి, ఇండియాలో దక్షిణఆఫ్రికాయొక్క వ్యాపారపు కమిషనరుగా ఉండున్నవారిని వాపసు పంపించి వేయవలెననియు, ఈరెండుదేశములమధ్య జరుగుచుండే కొన్నివ్యాపారములను నిషేధించవలెననియు, బలులు పబహులంపద్ధతిని కఠినముగా అవలంబించవలెననియు కోరినట్లును శ్రీయుత ఖారే గారు దక్షిణఆఫ్రికాలో బ్రిటిషువారికంటె ముందు పోయి శ్రమపడినదిభారతీయులేనని చర్చిలుగారు చెప్పినమాటను జ్ఞాపకముచేసి బ్రిటిషు సామ్రాజ్యము భారతదేశమునకు చేసిన అవమానమును ఆత్మగౌరవముగలఏదేశముగాని ప్రభుత్వముగాని సహించజాలవని గట్టిగాచెప్పినట్లును తెలియుచున్నది.

ఇండియా స్వాతంత్ర్యమునకై బ్రిటిషు పార్టీవాదము

లండనులో క్రొత్తగాబయలుదేరిన రాజకీయ పక్షముగు "కామన్ వెల్తు" జులై 2 తేదీనచేసిన ఒకప్రకటనలో అనేక అంశములతోపాటు భారతదేశాని కిపెంటనే స్వాతంత్ర్యమునీయవలెనని కోరినది.

పెద్దరాజ్యాల అధికారముజూచి చిన్నరాజ్యాలభయము.

ఇప్పుడు యూరపుఖండములో జర్మనులచే ఆక్రమించబడియున్న అనేకములైన చిన్నదేశాల ప్రభుత్వములు లండనులో ప్రవాసస్థములై బ్రిటిషు మిత్రమండలిపక్షమున చేరియున్నవి. అవి సంయుక్తజాతులను పేరుతో మిత్రమండలిలోని పెద్దదేశాలగు బ్రిటను, అమెరికా, రష్యా, చైనాలు తక్కిన దేశాలపై అధికారము చాలాయించు నేమోయని శంకించుచున్నట్లు 'న్యూయార్కు టైమ్సు' అను పత్రికయొక్క జూను 30 తేదినాటి సంచికలో ప్రచురించబడినది. ఇప్పుడు సంయుక్తజాతులవేర యూరపుఖండములో జర్మనీ ఆక్రమణయందు ఆహారములేకను, రోగాలచేతను బాధపడుచున్న ప్రజలకు ఆహారములను, మందులను పంపించుటకై ఒక ప్రణాళిక గలదు. దీనిప్రకారము ఇప్పుడు ఆహారములను, మందులను, బట్టలను పంపించి ఆదుకు మీకాసహాయము చేసినాము కాబట్టి మీరు మా అధికారానికి లొంగవలసదని ఆపెద్దరాజ్యాలు ఒత్తిడిచేయవచ్చునని చిన్నరాజ్యాలు భయపడుచువచ్చును కాబట్టి ఆభయమును తొలగించుట అవసరమని 'న్యూయార్కు టైమ్సు' పత్రికను సూచించినది.

వారి విమానాలు అనేకల న్యూజార్జియాదీవిని సమీపించుచున్నప్పుడు వాటిపై దెబ్బలను వేసినవి. న్యూజార్జియా దీవివైపున సముద్రంలో [illegible] జపానీయ యుద్ధనౌకలు మునిగిపడియున్నవట. అమెరికనుయుద్ధనౌకలు జులై 6 తేదినవన నాలసేపు [illegible] లో కిస్కాపై దెబ్బలను వేసినవి.

బర్మా

బర్మాలో బ్రిటిషుసేనలును, భారతీయసేనలును [illegible] జపానీయసేనల స్థానములపై దాడిపోయి అక్కడినుండి జపానువారి [illegible] కొన్ని [illegible] ఆ స్థానములను స్వాధీనపరచుకొని [illegible] జపానీయుల సేనలకు చాలనష్టములను కలిగించి, [illegible]

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B.